ప్రజాశక్తి

శనివారం 13 ఏప్రిల్ 2024 | 8 పేజీలు





కర్నూలు | నంద్యాల

బాలికలదే హవా

- ప్రథమంలో నంద్యాలలో 59 శాతం, కర్నూలులో 68 శాతం ఉత్తీర్ణత

- ద్వితీయంలో నంద్యాలలో 70, కర్నూలులో 76 శాతం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలదే హవా సాగింది. గత నెల ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలను నిర్వహించగా వాటి ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ శుక్రవారం విడుదల చేశారు. ప్రథమ సంవత్సరంలో నంద్యాల జిల్లాలో 59 శాతం, కర్నూలు జిల్లాలో 68 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో నంద్యాలలో 70 శాతం, కర్నూలులో 76 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు....



ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

కర్నూలు జిల్లాకు సంబంధించి మొదటి సంవత్సరంలో 19,818 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 13,394 మంది ఉత్తీర్ణత సాధించారు. 9,781 మంది బాలురు పరీక్షలు రాయగా 5,988 మంది ఉత్తీర్ణులయ్యారు. 10,037 మంది బాలికలు పరీక్షలు రాయగా 7,406 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురులో 61 శాతం, బాలికల్లో 74 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 17,294 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 13,210 మంది ఉత్తీర్ణులయ్యారు. 8,468 మంది బాలురు పరీక్ష రాయగా 6,063 మంది ఉత్తీర్ణత సాధించారు. 8,826 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా 7,147 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురులో 72 శాతం, బాలికల్లో 81 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎస్సీ, బీసీ, గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు ఈఏడాది ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో జిల్లా పదవ స్థానంలో నిలువగా ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 12వ స్థానంలో నిలిచింది. ఒకేషనల్ లో 74 మంది బాలురు పరీక్షలకు హాజరుకాగా 352 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 45 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

నంద్యాల జిల్లాకు సంబంధించి మొదటి సంవత్సరంలో 12,022 మంది విద్యార్థులు

వార్త 3లో

అంకెల్లో ఫలితాలు ఇలా...

కర్నూలు జిల్లా - ప్రథమ సంవత్సరం	
హాజరైన వారు	19,818
ఉత్తీర్ణులు	13,394
ఉత్తీర్ణత శాతం	68
కర్నూలు జిల్లా - ద్వితీయ సంవత్సరం	
హాజరైన వారు	17,294
ఉత్తీర్ణులు	13,210
ఉత్తీర్ణత శాతం	76
నంద్యాల జిల్లా - ప్రథమ సంవత్సరం	
హాజరైన వారు	12,022
ఉత్తీర్ణులు	7,102
ఉత్తీర్ణత శాతం	59
నంద్యాల జిల్లా - ద్వితీయ సంవత్సరం	
హాజరైన వారు	9,165
ఉత్తీర్ణులు	6,429
ఉత్తీర్ణత శాతం	70

కర్నూలు జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు ఉత్తీర్ణత శాతం

యాజమాన్యం	ప్రథమం	ద్వితీయం
ప్రభుత్వ	38	55
రెసిడెన్షియల్	90	91
సాంఘిక సంక్షేమ	89	88
మోడల్ స్కూల్	57	60
బీసీ సంక్షేమ	97	94
కేజీబీవీ	57	66
ఎయిడెడ్	57	65
ప్రైవేట్	75	82



కెజిబివి విద్యార్థిని నిర్మలను అభినందిస్తున్న కర్నూలు కలెక్టర్ డాక్టర్ సృజన

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

ఇంటర్‌లో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నంద్యాల పట్టణంలో చోటు చేసుకుంది. పరీక్షల్లో తప్పితే మళ్లీ రాసుకుని పాసవచ్చనే విచక్షణ కోల్పోయి ఇలాంటి చర్యలకు పాల్పడటం బాధాకరం... శుక్రవారం ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. నంద్యాలలోని ఓ ప్రయివేట్ జూనియర్ కళాశాలలో ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదివిన రజిత (17) ఫలితాలలో తాను ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై ఇంటిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు.



ఆధునిక, సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకోవాలి

- పిఎన్ఎం జిల్లా కార్యాలయం ప్రారంభ సభలో ఎంఏ.గఫూర్

కర్నూలు కొత్తబస్టాండు వద్ద సర్దార్ హస్మి-డాక్టర్ గరికపాటి రాజారావు పేరుతో నిర్మించిన ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయాన్ని రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ విద్యావేత్త జి.పుల్లయ్య ప్రారంభించారు.

వార్త మెయిన్‌లో

ఇవిఎంలు, వివి ప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- నంద్యాల కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఇవిఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి దశ ర్యాండమైజేష న్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేశామని నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల

వార్త 3లో



ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్న నంద్యాల కలెక్టర్ శ్రీనివాసులు

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

- సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను పరిశీలించిన కర్నూలు ఎస్‌పి

- ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కు వినియోగం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. అందులో భాగంగా ఓర్వకల్లు మండలంలోని అతి సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలయిన పాలకొలను, నన్నూరు గ్రామాలను సందర్శించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్‌పి కోరారు. స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు రూరల్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఓర్వకల్లు ఎస్ఐ రాజా రెడ్డి, ఎలక్టోరల్ ఆఫీసర్ మురళీ, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.



సమస్యాత్మక కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

జిల్లాలో సెబ్ డిప్యూటీ కమిషనర్ విస్తృత పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, అనంతపురం జోనల్ డిప్యూటీ కమిషనర్ టి. విజయ శేఖర్ కర్నూలు జిల్లాలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. రానున్న ఎలక్షన్స్ నేపథ్యంలో జిల్లా లోని పంచలింగాల, సుంకేశుల చెక్ పోస్ట్ , ఎస్ఇబి స్టేషన్ కర్నూలులను ఆకస్మిక తనిఖీలు చేసి తగు సూచనలు ఇచ్చారు. కర్నూలు సెబ్ స్టేషన్ కాంపౌండ్‌లోని సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి తగు సూచనలు జారి చేశారు. తదుపరి నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, నాటు సారా , అనధికార మద్యం అమ్మక కేంద్రాల పై దాడులు విస్తృతం చేయాలని తెలిపారు. నాటుసారా విషయంలో అప్రమత్తంగా ఉండాలని పూర్తిగా నిర్మూలించాలని సిబ్బందిని హెచ్చరించారు. పాత నేరస్తులందరిపై ముందస్తు నేర నిరోధం కొరకు బైండోవర్లు చేయాలని ఆదేశించారు.



మద్యం డంప్‌లపై దృష్టి సారించి, పాత నేరస్తులపై నిఘా పెంచాలని తెలిపారు. ప్రధాన కింగ్ పిన్‌లను గుర్తించి వారి పై పిడియాక్ట్ ఆర్డ్ , జిల్లా బహిష్కరణ చర్యలు చేపట్టాలని, అక్రమ మద్యాన్ని సరఫరా చేసే మార్గాల్లో రూట్‌వాచ్‌లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇతర జిల్లాల సెబ్ అధికారులతో కలిసి అంతర్ జిల్లా దాడులు నిర్వహించాలని సూచించారు. చెక్ పోస్టుల్లో ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే ప్రతి వాహనాన్ని కుణ్ణంగా పరిశీలించి, ఇతర రాష్ట్ర మద్యాన్ని మన రాష్ట్రంలోనికి రానివ్వకుండా చూడాలని తెలిపారు. విధుల్లో అలసత్వం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశం లో కర్నూల్ స్టేషన్ సెబ్ ఇన్‌స్పెక్టర్ కెఆర్ రాజేంద్ర ప్రసాద్, డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఇ. నరసా నాయుడు, సుంకేశుల చెక్ పోస్ట్ ఇన్‌స్పెక్టర్ మల్లిక, పంచలింగాల చెక్ పోస్ట్ ఎస్ఐ రాజశేఖర్ లు పాల్గొన్నారు. అని కర్నూల్ స్టేషన్ సెబ్ ఇన్‌స్పెక్టర్ కెఆర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

ఇంటర్లో శ్రీకృష్ణ రవీంద్ర ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ప్రథమ , ద్వితీయ సంవత్సర ఇంటర్ ఫలితాలలో రవీంద్ర , శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలు అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించాయని విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య చైర్మన్ జివిఎం మోహన్ కుమార్, ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, కోఆర్డినేటర్ సురేంద్ర రెడ్డిలు పేర్కొన్నారు. సీనియర్ ఎంపిసిలో బి .హిమచంద్ర 985 ,కె.రాహితి మేఘన 985, సాయి యశోద 984, బైపిసిలో విభాగంలో ఎస్.సుమయ హప్స 985 ,సనా సమ్రీన్ 982 మార్కులు సాధించారన్నారుజ జూనియర్ ఎంపిసి విభాగంలో కె.రాజేశ్వరి 463, బి.శివమనీషా 462, బైపిసి విభాగంలో అర్షియా సుల్తానా 431, బి. ఉషారాణి 431 మార్కులు సాధించి కళాశాలల టాపర్లుగా నిలిచారన్నారు. ఈ అద్భుత ఫలితాలు సాధించడానికి కృషిచేసిన అధ్యాపకబృందాన్ని వారు అభినందించారు.

మై డ్రీమ్ సంసిద్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని స్థానిక సంతోషనగర్ సంసిద్ శ్రీ లక్ష్మీ పాఠశాలలో ఆర్ విపిఎస్ ఆధ్వర్యంలో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 'మై డ్రీమ్ స్కాలర్షిప్ టెస్టు' ను నిర్వహించారు. ప్రతిభను కనబరచి గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ మహబూబ్ అలీ ఖాన్, హెడ్ మిస్ట్రెస్ కీర్తి సింధియా శుక్రవారం బహుమతులను అందజేశారు. బహుమతులు, మెడల్స్ , సర్టిఫికెట్లతో సత్కరించారు. ఇటువంటి ఎన్నో వైవిధ్యమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో సంసిద్ శ్రీలక్ష్మీ పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రిన్సిపల్ మహబూబ్ అలీ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ మేనేజర్ సుమిత్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధా ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు ఎడ్యుకేషన్

ఇంటర్ ఫలితాల్లో శ్రీ మేధా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబరిచారని కాలాశాల చైర్మన్ కె.రాముడు తెలిపారు.జూనియర్ ఎంపిసిలో యు.అలేఖ్య 459 మార్కులు, ఇ.జగదీశ్ గుప్తా 445 మార్కులు, బి.చిన్ను 406, బి.ఖాసీంరాజు 403, వై.మూర్తి 396 మార్కులు సాధించగా బైపిసిలో 407 మార్కులు సిఇసి లో జె.నవాజ్ షరీఫ్ 442 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసిలో కె.ఉదయ్ కిరణ్ 987, కె.మధు 929,ఎస్.రాజేష్ 897,వై నరసింహ రెడ్డి 856 మార్కులు బైపిసిలో పి.శ్రీ నిత్య 911 మార్కులు, ఎన్.ఉపేంద్ర 853 మార్కులు, ఎ.భాగ్య లక్ష్మి 852 మార్కులు సాధించారన్నారు.



ఆచార్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని ఆచార్య జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ , ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఈ కళాశాలకు చెందిన జూనియర్ బైపిసి విభాగంలో 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. భాగంలో ఫరీహ తాజీన్ 428 మార్కులు సాధించింది.జిల్లాలో టాపర్గా నిలిచింది. ఎంపిసి విభాగంలో 463 ,462 ,461, 460 మార్కులు సాధించడమే కాకుండా బైపిసి విభాగంలో 427, 416 మార్కులు సాధించినట్లు డైరెక్టర్ డాక్టర్ ఎం.అనంత తో పాటు ఎస్వీ ప్రసాద్ జిఎం రవీంద్రనాథ్ శర్మ, ఎటిఎం ఈశ్వర్ రంజన్ శుక్రవారం వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో మహిత 978 మార్కులు బైపిసి విభాగంలో షేక్ మక్బా హుస్సేన్ 978 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని వారుపేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు.

ఇంటర్‌లో టౌన్ మోడల్ ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ , అధ్యాపకులు

ఇంటర్మీడియట్ ప్రథమం , ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో కర్నూలు నగరంలోని టౌన్ మోడల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సి.సుంకన్న మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో 40 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 60ఉత్తీర్ణత శాతం నమోదయిందన్నారు . ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ మోడల్ స్టూడెంట్స్ ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. సెకండ్ ఇయర్‌కు సంబంధించి ఎంపిసి గ్రూపులో ఎం.వైష్ణవి 961, కె. జావీద్ 961 ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ద్వితీయ స్థానంలో అబ్దుల్ మోహి 959 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపుకు సంబంధించి హరీష్ గౌడ్ 960 మార్కులు,తో ప్రథమ స్థానంలో .జి వెంకటలక్ష్మి 944 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ద్వితీయ సంవత్సర సిఇసి సంబంధించి ఎం.గాయత్రి 951 మార్కులలో ప్రథమ స్థానంలో , యు.వినయ్ కుమార్ 950 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు.. ద్వితీయ సంవత్సరం హెచ్ఇసికి సంబంధించి ఎం సందేశ్ కుమార్ 950 మార్కులతో ప్రథమంలో. కె.ఆయేషా 938 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ద్వితీయ సంవత్సర ఒఎకు సంబంధించి ఎం.ఆనంది 950 మార్కులు, ఎం.మానస 955 మార్కులు, పి రజియా 944 మార్కులు వచ్చాయన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో బి పావని 458 మార్కులు మొదటి స్థానంలో, లలిత రాణి 454 మార్కులతో, ఆర్ వైష్ణవి 433 మార్కులతో నిలవడం జరిగిందన్నారు. బైపిసి మొదటి సంవత్సరంగ్రూపుకు సంబంధించి టి రేణు విజయ 429 మార్కులు, డి నందిని 406మార్కులు నిలిచారన్నారు. మొదటి సంవత్సరం సిఇసిలో కళ్యాణ్ 421 మార్కులు, ఎస్ మొహమ్మద్ సల్మాన్ 405 మార్కులను సాధించారన్నారు. మొదటి సంవత్సరము హెచ్ ఇసి గ్రూప్‌న కు సంబంధించి కె. అంజి 376 మార్కులతో, ఎం.అభిషేక్ 290 మార్కులను సాధించారన్నారు. ఒఎకు కు సంబంధించి లయ స్వాతి 484 మార్కులు, మనీశ్వర్ 478 మార్కులు, తేజస్విని 47 మార్కులను సాధించారన్నారు. ద్వితీయ సంవత్సర సిఇసి తెలుగు మీడియం సి రవితేజ 846 మార్కులతో, ఎం కుమారి భాయ్ 843 మార్కులను సాధించారన్నారు. హెచ్ఇసి తెలుగు మీడియంకు సంబంధించి సంజన 696 మార్కులు, పి.ప్రతాప్ 641 మార్కులు పొందారన్నారు. ద్వితీయ సంవత్సర బైపిసి తెలుగు మీడియంకు సంబంధించి సలోమి 900 మార్కులు పొందారన్నారు. క్రమశిక్షణతో నిరంతరం విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతోనే ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిందని పేర్కొన్నారు.

గురుకులంలో ఇంటర్ లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -సి బెళగల్




సి బెళగల్ లోని గురుకులంలో ఇంటర్ విద్యార్థులు ఫలితాల్లో ప్రతిభను చాటుకున్నారు. జూనియర్ ఎంపిసిలో 33 మందికి గాను 26మంది, బైపిసిలో లో 37 కు గాను 28 మంది ఉత్తీర్ణులయ్యారు. 77శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. సీనియర్ఎంపిసిలో లో 37 కు గాను 27మంది, బైపిసిలో 39 కు గాను 25 మంది ఉత్తీర్ణులయ్యారు. 73శాతం ఉత్తీర్ణత నమోదయింది. జూనియర్ ఎంపిసిలోలో అభిరామ్ 436, సీనియర్ బైపిసిలో బైపిసిలో శివరాజు 955 మార్కులు సాధించారు.

టిడిపి తోనే బిసిల అభివృద్ధి

ప్రజాశక్తి-మద్దికేర : టిడిపి అధికారంలోకి వస్తేనే బిసిలకు అభివద్ధి సాధ్యమవుతుందని యడవలి తెలుగుదేశం సీనియర్ నాయకులు నంది రాముడు అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో మండల బిసి నాయకులు అందరూ పాల్గొని జయహో బిసి సభను విజయవంతం చేశారన్నారు. ఆయన నియోజకవర్గంలో బిసిలంతా టిడిపి వైపె ఉన్నారన్నారు. నంది జయరాముడు మాట్లాడుతూ టిడిపిలో బిసిల అభివృద్ధికి ఆదరణ పథకాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు.

కెజిబివిలో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో 26 కెజిబివిల లో 588 మంది విద్యార్థినులు ప్రథమ సంవత్సరం పరీక్షలు రాయగా 372 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరానికి గాను 488 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 358 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి శుక్రవారం వెల్లడించారు. ఆస్పరికె, దేవనకొండ , కల్లూరు నందవరం కెజిబివి విద్యార్థినిలు 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు ఎంపిసి విభాగానికి కెజిబివి గూడూరు లో చదివిన జి. విజయలక్ష్మి అనే విద్యార్థిని 956 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. మద్దికేర కెజిబివికికి చెందిన పి.సుస్మిత విద్యార్థిని 924 మార్కులతో ద్వితీయ స్థానంలో ,ఆదోని కెజిబివికి చెందిన పి.విజయలక్ష్మి 921 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. .జిల్లాలో బైపిసి విభాగానికి సంబంధించి కెజిబివి కోడుమూరు రెండవ సంవత్సరంలో ఎం.సుమలత 963 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో. సి.జయలక్ష్మి అనే విద్యార్థిని 921 మార్కులతో ద్వితీయ స్థానంలో, తుగ్గలికి చెందిన ఈ.రాజమ్మ 917 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. కెజిబివి ఆస్పరి నందు ఇంటర్ బిపిసి గ్రూపులో చదువుతున్న నిర్మల బైపిసి విభాగంలో 421 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో సాధించిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ప్రత్యేకంగా కెజిబివి విద్యార్థిని నిర్మలను అభినందించారు.

నా భర్తకు ఓటేయండి

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్



తన భర్త కోడుమూరు టిడిపి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ఓటు వేసి గెలిపించాలని ఆయన సతీమణి సుధారాణి కోరారు. కర్నూలు మండలం ఈ తాండ్రపాడు గ్రామంలో మహిళా కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని, తద్వారా మహిళల సంక్షేమంతో పాటు ప్రధానంగా అభివృద్ధిపై దృష్టి సారించాలనున్నారన్నారు. తన భర్తను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులను పరామర్శించిన డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : ఉగాది పర్వదినాన చిన్నటేకూరు గ్రామంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడిన చిన్నారులు కోలుకుంటున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారులను ఆయన పరామర్శించి వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. వారికి అందుతున్న వైద్యసేవల గురించి విచారించారు.



గాయపడిన వారితో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ఉగాది పండుగ ఉత్సవాలలో భాగంగా 11న చిన్న టేకూరు గ్రామము లోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర ప్రభోత్సవ సందర్భంగా జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడిన 13 మంది పిల్లలకు అందుతున్న వైద్యసేవలగురించి అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్స్‌తో చర్చించినట్లు తెలిపారు. భాధిత తల్లి తండ్రులను పరామర్శించి , పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన చికిత్స అందిస్తున్నారని వివరించారు, ప్రస్తుతం పిల్లలందరూ కోలుకుంటున్నారని భయపడవలసిన అవసరం లేదని వారిని ధైర్య పరిచారు.

బాలికలదే హవా

మొదటి పేజీ తరువాయి....

పరీక్షలకు హాజరుకాగా 7,102 మంది ఉత్తీర్ణత సాధించారు. 5,565 మంది బాలురు పరీక్షలు రాయగా 2,850 మంది ఉత్తీర్ణులయ్యారు. 6,457 మంది బాలికలు పరీక్షలు రాయగా 4,252 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురులో 51 శాతం, బాలికల్లో 66 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 9,165 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 6,429 మంది ఉత్తీర్ణులయ్యారు. 3,954 మంది బాలురు పరీక్ష రాయగా 2,482 మంది ఉత్తీర్ణత సాధించారు. 5,211 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా 3,947 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురులో 63 శాతం, బాలికల్లో 76 శాతం ఉత్తీర్ణత నమోదైంది.గత ఏడాది తో పోల్చుకుంటే ఈ సారి ఊతీర్ణతా శాతం పెరిగింది.. గతంలో 56 శాతం ఉత్తీర్ణత ఉండగా, ఈసారి జిల్లాలో 70 శాతం ఉతీర్ణత సాధించారు.గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది మెరుగ్గానే ఉత్తీర్ణత శాతం పెరిగిందనే చెప్పొచ్చు.అలాగే ప్రభుత్వ, ప్రయివేట్, ఒకేషనల్, కేజీ బివి,ఏపీ మోడల్ స్కూల్స్ జూనియర్ కళాశాలవారీగా చూస్తే జిల్లాలోని 21 ప్రభుత్వ కళాశాల నుండి మొదటి సంవత్సరం లో 1,677 మంది పరీక్షలు రాయగా 764 మంది పాసై 45.56 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం లో 1,039 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 647 మంది పాసై 64.87 శాతం అతిరథ సాధించారు.57 ప్రయివేట్ కళాశాలల నుండి మొదటి సంవత్సరంలో 7920 మంది పరీక్షలు రాయగా 4,743 మంది పాసై 59.89 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 6,015 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4,150 మంది విద్యార్థులు పాసై 68.99 శాతం ఉత్తీర్ణత సాధించారు.

నంద్యాల జిల్లాలో టాపర్లు

జిల్లాలోని ప్రభుత్వ కళాశాల నుండి అత్యధిక మార్కులు సాధించి జిల్లాలోనే టాపర్స్ గా నిలిచి ప్రభుత్వ కళాశాలల స్థాయిని పెంచారు. కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలకు ఏమాత్రం తీసిపోమని,వాటికి దీటుగా నిలిచారు. అందులో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో నంద్యాల బొమ్మల సత్రం దగ్గర ఉన్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నుండి ఎంపీసీ విభాగంలో ఎం వైభవి 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి 95.7 శాతం సాధించింది. అలాగే అదే కళాశాలకు చెందిన హరిక లీలాంజలి బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి జిల్లా పేపర్ గా నిలిచారు. విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని గణేకల్ గ్రామానికి చెందిన 8 మంది వాలంటీర్లు, నారాయణ పురం గ్రామానికి చెందిన మరో 8 మంది రాజీనామా చేశారు. శుక్రవారం తమ రాజీనామా పత్రాలను ఆదోని ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ విజయ్ శేఖర రావు, ఇన్‌ఛార్జ్ ఇఒఆర్‌డి నాగరాజుకు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పథకాలు అందించడంలో కీలపాత్ర పోషించామని వాలంటీర్లు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి ఓం ప్రకాష్ పాల్గొన్నారు. **కౌతాళం**లోని సచివాలయం-1లో ఇద్దరు, తోవి గ్రామానికి చెందిన 9 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఎంపిడిఒ రఘునాథ్ గుప్తాకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు గోవర్ధన్, విశ్వనాథ్ మాట్లాడారు. ప్రజా సేవకులు వాలంటీర్లపై రాజకీయరంగు వేయడం బాధాకరమని తెలిపారు. ప్రతి నెలా ఇంటి వద్దనే పింఛన్లు అందుకుంటున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఈనెల ఎన్నో ఇబ్బందులు పడ్డారని చెప్పారు. త్వరలో మరి కొంతమంది వాలంటీర్లు కూడా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.

ఇవిఎంలు, వివిప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

మొదటి పేజీ తరువాయి....

ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. డిఆర్ఒ ఎ.పద్మజ, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఇవిఎంల నోడల్ అధికారి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం గంటలకు ఇవిఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టి పూర్తి చేసామన్నారు. తొలుత నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన ఇవిఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టామని, అనంతరం జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇవిఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టి పూర్తి చేశామన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సంబంధిత రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. అనంతరం టెక్కే మార్కెట్‌యార్డ్‌లో ఇవిఎంలు భద్రపరిచిన గోడౌన్‌లో నియోజకవర్గాల వారీగా ఇవిఎంలు, వివిప్యాట్స్ యంత్రాలను కేటాయించి సంబంధిత నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు యంత్రాలను చేరవేస్తామని తెలిపారు. మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో బిజెపి తరఫున కశెట్టి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ బాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామ్ రెడ్డి, వైవి రామిరెడ్డి, వైసిపి తరఫున అనిల్ అమృత రాజు, సాయిరాంరెడ్డి, సిపిఐ(ఎం)తరఫున పూల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని సాగనంపుదాం

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు పెడుతూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని ఆదోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. శుక్రవారం ఆదోనిలోని జెబి గార్డెన్స్‌లో టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు, ఆదోని అసెంబ్లీ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ తనకు అనుకూలంగా మార్చుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదోని నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. భూ కబ్జాలకు పాల్పడుతూ, అమాయకులను భయపెడుతూ ఆస్తులు పెంచుకున్నారని తెలిపారు. పేకాట, మట్కా నిర్వహించే వారికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. కర్ణాటక మద్యం రవాణా చేయించి, అనుచరులతో విక్రయిస్తూ కమీషన్లకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఆదోనిలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి రాజకీయ జీవితంలో ఒక్కసారైనా ప్రస్తావించారా అని నిలదీశారు. అధికారం ఉన్నప్పటికీ ఆదోని అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలంటూ సవాలు విసిరారు. సాయి ప్రసాద్ రెడ్డికి రాజకీయంగా నూకలు చెల్లాయని, ఈ ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి వైసిపిని గద్దె దింపే వరకు నిద్ర పోరాదని కోరారు. నాయకులు ఉమాపతి నాయుడు, భూపాల్ చౌదరి, కుబేర్‌నాథ్, మారుతి నాయుడు, సిద్ధార్థ నాయుడు, ముజిబా అహ్మద్, వెంకటేష్ చౌదరి, తిమ్మప్ప, వెంకటేష్, లక్ష్మీనారాయణ, ప్రతాపరెడ్డి, బసాపురం రామస్వామి, అయ్యన్న, వాల్మీకి రవి, కాశీ, జెబి గార్డెన్స్ యాజమాని రంగన్న, వీరేంద్ర, హనుమంతు ఉన్నారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

వైసిపిలోకి టిడిపి నాయకులు

ప్రజాశక్తి- ఆలూరు

సత్తెనపల్లి నియోజకవర్గం దూలిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ రామ్ సుబ్బారెడ్డి, వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం వైసిపిలో చేరారు. టిడిపి ఆలూరు మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, నియోజకవర్గ ముఖ్యనేత కోట్ల హరి చక్రపాణి రెడ్డి, శశికళ కృష్ణమోహన్, మాజీ జడ్‌పిటిసిలు రేగుల రమణ, రాఘవేంద్ర, మాజీ ఎంపిపిలు భీమలింగప్ప చౌదరి, గజ్జెల్లి సిద్ధప్ప వైసిపిలో చేరారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నించారు. కొన్ని సందర్భాల్లో మల్లికార్జునకు టికెట్ వచ్చినట్లు సంకేతాలు వెలువడ్డాయి. కొన్ని దశాబ్దాలుగా టిడిపిని అంటిపెట్టుకున్నా అధిష్టానం తనకు టికెట్ కేటాయించలేదని అసంతృప్తికి గురయి పార్టీని వీడారు. కోట్ల హరి చక్రపాణి రెడ్డి 2014 ఎన్నికల్లో వైసిపి తరఫున పత్తికొండ బరిలో నిలిచి కెఇ.కృష్ణమూర్తితో తలపడ్డారు. ఆ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో కెఇ గట్టెక్కారు. తర్వాత వైసిపిని వీడిన హరి చక్రపాణి రెడ్డి 2019 ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం బిజెపి తరఫున నిలబడేందుకు సిద్ధమయ్యారు. బిజెపి టికెట్ కేటాయించినప్పటికీ ఆయన వదిన కోట్ల సుజాతమ్మ టిడిపి తరఫున ఆలూరు బరిలో నిలవడంతో ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు. ఆ ఎన్నికల్లో సుజాతమ్మకు మద్దతుగా నిలిచారు. కోట్ల హరి చక్రపాణి రెడ్డి 2006 ఎన్నికల్లో దేవనకొండ జడ్‌పిటిసిగా పనిచేశారు. దశాబ్దాలుగా దేవనకొండ మండలంలో టిడిపికి తిరుగులేని నాయకునిగా కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడును ఓడించారు. ప్రస్తుతం ఈయన ప్రభావం దేవనకొండ మండలంలో చూపే అవకాశం ఉంది. వైసిపిలో చేరిన మల్లికార్జున చౌదరి కూడా నియోజకవర్గంలో కొంత కేడర్ ఉంది. ప్రస్తుతం వైసిపిలో చేరిన ముఖ్యనేతల ప్రభావం గెలుపులో వైసిపికి ఎంతో కొంత తోడ్పడుతుంది. టిడిపి అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్ మాత్రం పార్టీ నుంచి ముఖ్యనేతలు వీడుతున్న కార్యకర్తలే పార్టీకి బలమంటూ నియోజకవర్గంలో ఒంటరిగానే పర్యటిస్తూ గెలుపు కోసం పోరాడుతున్నారు. భవిష్యత్తులో రెండు పార్టీల్లోనూ వలసలు ఊపందుకునే అవకాశాలున్నాయని పలువురు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు.



జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరుతున్న నాయకులు

వైసిపి ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని బైచిగేరి గ్రామంలో ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌లు శుక్రవారం ప్రచారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శ్రీఅంబా భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. స్థానిక వైసిపి శ్రేణులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అందించిన పథకాలను వివరించారు. సర్పంచి మహాదేవ, ఆత్మ ఛైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, కాంట్రాక్టర్ గోవర్ధన్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నల్లారెడ్డి, మాజీ జడ్‌పిటిసి ఆనంద్, విరుపాపురం సర్పంచి ప్రహ్లాద్ యాదవ్, పెద్దహరివాణం సర్పంచి రాము, వైసిపి నాయకులు బింగి పూజారి వీరేష్, బిపి.బలరాం, సంతోష్, నాగరాజ్, రాయల్ నగర్ ఈరన్న పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు : టిడిపి నుంచి పది కుటుంబాలు పటేల్ గోపాల్ సింగ్, విశ్వనాథ్ సింగ్, బుజ్జి సింగ్, రతన్ సింగ్, కిసాన్ సింగ్, మహేందర్ సింగ్, శివసింగ్, భగవత్ సింగ్, కిరణ్, తిలక్‌లు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని, కష్టపడి పని చేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి



థెరిసా కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ఆత్మకూరు : ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో ఆత్మకూరు పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో విజయకేతనం ఎగరవేశారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం వెంకట సుబ్రహ్మణ్యం (460/470), డి మన్సూర్ స్టేట్ (559/470), పి అసిఫ్ హుస్సేన్ (458/470) మార్కులు సాధించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో డి రియాజ్ 979 సి పవన్ 970 ఏం మమత 934 అలాగే బైపీసీ విభాగంలో సనా ఫాతిమా 950, ఇష్రత్ భాను 943, ఎస్తేర్ రాణి 905 అలాగే సిఇసి విభాగంలో పి సిద్ధార్థ 907,సంతోష్ కుమార్ 851 మార్కులు సాధించారు. ఈ స్టేట్ ర్యాంక్స్ సాధించిన మా విద్యార్థులకు కళాశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్,కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, అధ్యాపక బృందం మెడల్స్,దశ్వాలువలతో సత్కరించారు. విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 175 మంది పరీక్షలు రాయగా 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. రెండో సంవత్సరం విద్యను అభ్యసించిన విద్యార్థులు 125 మంది పరీక్షకు హాజరు కాగా 76 మంది విద్యార్థులు పాస్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు తెలిపారు. **కేజీబీవీలో...** ఆత్మకూరు పట్టణంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 16 మంది విద్యార్థినీలు పరీక్షలు హాజరుకగా 15 మంది ఉత్తీర్ణతను సాధించినట్లు. రెండవ సంవత్సరం విద్యార్థులు 23 మంది పరీక్షలు హాజరుకాగా 18 మంది ఉత్తీర్ణతను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల తెలిపారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు




కార్తీక సీనియర్ ఎంపిసి 970 | అశ్విని సీనియర్ ఎంపీసీ 968 | అజయ్ ప్రవీణ్ సీనియర్ బైపిసి 965




మొహిద్దిన్ జూనియర్ ఎంపీసీ 457 | రాజేశ్వరి జూనియర్ బైపిసి (420 | దీప్తి జూనియర్ సిఈసి (455

ఇంటర్ ఫలితాల్లో

కెవి సుబ్బారెడ్డి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో పట్టణానికి చెందిన కె.వి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. అందులో భాగంగా ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో కార్తీక (970/1000), అశ్విని (968/1000) బైపీసీ విభాగంలో అజయ్ ప్రవీణ్ (965/1000), రషీదా, సుధాశ్రీలు 954 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో మగ్దుమ్ మొహిద్దిన్ (457/470), జ్యోతి 454 మార్కులు సాధించింది. అలాగే బైపీసీ విభాగంలో రాజేశ్వరి (420/440), షరీఫ్ 392 మార్కులు సాధించాడు. సీఈసీ విభాగంలో దీప్తి (455/500), ధరణి 438 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర రెడ్డి అభినందనలు తెలిపారు.

ఎపి మోడల్ స్కూలు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పాములపాడు

ఇంటర్ ఫలితాలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటి మండల టాపరుగా నిలిచారు. మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ జీ రేవతి బైపిసి(926/1000) మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ వై సుశిమిత ఎంపీసీ (443/479) మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర మాట్లాడుతూ సెకండియర్ 46 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 42 మంది ఉత్తీర్ణులయ్యారని, ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 67 మంది పరీక్షలు రాయగా 52 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. టాపర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.


జి రేవతి


సుస్మిత

ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. షేక్షావలి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో ఎం పి సి గ్రూప్ నందు ఎస్ మధుప్రియ 793 మార్కులు, ఎం. సంపత్ 737, బైపిసి గ్రూప్ నందు పి తేజస్విని 779, ఏ అశోక్ 675, సీఈసీ గ్రూపు నందు ఈ హేమలత 717, ఆర్ కృపారావు 529 మార్కులు, హెచ్ ఇ సి పి ముఖేష్ 545 మార్కులు, ఎస్ మహమ్మద్ ఆషామ్ 495 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ నందు ఎం ముబీన 306 మార్కులు, చరణ్ కుమార్ 237, బైపిసి షఫీ ఉల్లా 216, జై కైలాష్ 185, సిఇసి వై సుధీర్ 300, వై సందీప్ 300, కే క్రాంతి కుమార్ 295 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలోఉత్తీర్ణత శాతం 67% అని, ప్రథమ సంవత్సరంలో 47 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.


ఎం ముబీన


ఎస్. మధు ప్రియ ఎం.పి.సి 793

ఇంటర్ ఫలితాల్లో రావూస్ ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రావు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల చైర్మన్ ఏ.ఎం.వి అప్పారావు డైరెక్టర్ ఏ మోని చంద్ర తెలిపారు. శుక్రవారం ప్రకటించిన జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో రావూస్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారని వారు పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగము నందు కే శ్రావణి 1000 మార్కులకు గాను 983 మార్కులు, ఎం సుకేశిని 980 మార్కులు, బై పీసీ విభాగము నందు కే అనూష 1000 మార్కులకు గాను 980 మార్కులతో పాటు 970 పైన 17 మంది సాధించి నంద్యాల జిల్లా నందు చరిత్ర సృష్టించారని తెలిపారు. అలాగే సీఈసీ విభాగమునందు షేక్ ఆఫీ జూన్ 1000 మార్కులకు గాను 961, జె పుష్పలత 953, మరియు ఎం ఈ సి విభాగం నందు 1000 మార్కులకు గాను డి ఎస్ జస్విక 930 మార్కులు సాధించి రావూస్ విజయ పరంపర కొనసాగించారని తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగము నందు వై శ్రావణి అనే విద్యార్థికి470 మార్కులకు గాను 464 మార్కులు, సి రవితేజ అనే విద్యార్థికి 464, బి పూర్ణేశ్వరావు 462, బి ఎన్ కుమార్ 462, ఎస్ జాహ్నవి 462, డి సాహితి 461, యు సుస్మిత 460, ఎంవి అశ్విని 460, సి జస్వంత్ 460 మార్కులతో పాటు 455 పైన 24 మంది 450 పైన 36 మంది సాధించి నంద్యాల జిల్లా చరిత్రను తిరగ రాశారని చైర్మన్ డైరెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులను అభినంది ంచారు. అలాగే బైపీసీ విభాగం నందు 440 మార్కులకు గాను ఎం వైష్ణవి 432 మార్కులు, బి పల్లవి 428, డి సూర్య కుమారి 427, డి రుక్సానా 427,. వీ తులసి 426,. డి కేదారేశ్వరి 422 మార్కులతో పాటు 440కి 420 పైన 6 మంది, 410 పైన 12 మంది 400 పైన 23 మంది సాధించి రావూస్ గణ చరిత్రను మరొకసారి నంద్యాల జిల్లా సమాజానికి తెలియజేశారు. అలాగే సీఈసీ విభాగము నందు 500 మార్కులకు గాను షేక్ ఆయేషా 486 మార్కులు, డి సిద్ధు 473 మార్కులు షేక్ మదర్ వలి 455 మార్కులతోపాటు 450 పైన నలుగురు, 400 పైన 12 మంది సాధించి సిఈసీ గ్రూపు నందు రావూస్ ఆధిపత్యాన్ని చాటారు.


మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన సభలో కళాశాల చైర్మన్ ఏ ఏం వి అప్పారావు డైరెక్టర్ మోని చంద్ర

శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి బ- నగానపల్లె

పట్టణంలోని శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్. రాజశేఖర్ ,కరస్పాండెంట్ యం.ముని రామిరెడ్డి, డైరెక్టర్ ఓ.వెంకటసుబ్బయ్యలు తెలిపారు. శుక్రవారం ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో శ్రీ సాయి సిద్ధార్థ విద్యార్థులు విజయ డంకా మోగించినట్లు వారు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో జి. భాస్కర్ ఆచారి 460/470, ఎస్ నూర్జహాన్ 459/470, బైపీసీలో సుహన ఫాతిమా 424/440, సీఈసీ లో హిమాని 475/500 సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఎస్ నాగ గౌరి 977/1000, బైపిసిలో హజీ బేగం 965/1000, సీఈసీలో జి .కావ్య శ్రీ 927/100 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అధ్యాపకులు అభినందించారు.

సత్తా చాటిన న్యూక్లియస్ విద్యార్థులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలోని పద్మావతి నగర్ నందుగల న్యూక్లియర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన 2024 మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించి మరోసారి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు సీనియర్ ఎంపీసీలో 1000 గాను దీపక్ 978, శ్రీనివాసులు971, శ్రీకర్ శర్మ970, సీనియర్ బైపీసీలో శ్రావణి1000 గాను 955, ఇమ్రాన 953, శిల్పా నజరీన్ 951, సీనియర్ సీఈసీ లో హీనా 1000 గాను 950 మార్కులు, అలాగే జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను స్నేహలత రెడ్డి 465, తస్లీమ్ 465, అనిషా తబుసుమ్ 465, జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కుల గాను మహీన్ 434, మహమ్మద్ సమీర్ 432, మౌనిక 430, జూనియర్ సీఈసీ లో 500 మార్కులకు గాను సాదియా సుల్తానా 480, కరిష్మా 472, నికిష్ 443 మార్కులు సాధించారన్నారు. ఈ ఫలితాలు తమకేంతో ఆనందం కలిగించాయని తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఇంతటి గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులను అధ్యాపకులను విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ ఫలితాలు తమ బాధ్యతను పెంచాయని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎన్ వి వాసుదేవ రెడ్డి గారు మాట్లాడుతూ న్యూక్లియస్ కాలేజ్ తరపునుంచి అందరికీ శుభాకాంక్షలు. న్యూక్లియస్ కాలేజ్ ను ఆదరిస్తున్నటువంటి నంద్యాల జిల్లా ప్రజలకు మా విద్యార్థులు ,తల్లిదండ్రులకు మా శ్రేయోభిలాషులకు విద్యార్థిని ,విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న మన్నారు. ఈ విధంగా ముందు ముందు కూడా మా న్యూక్లియస్ కాలేజ్ విద్యార్థులు మంచి విజయాలు సాధిస్తారని తెలిపారు.


ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ రెడ్డి తదితరులు

కెజిబివి టాపర్‌గా అమీనాబి

- ఎమ్మెల్యే దంపతులు ప్రశంసలు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కస్తూరిబాగాంధీ బాలికల కళాశాలకు చెందిన దూదేకుల అమీనాభి కళాశాల టాపర్‌గా నిలిచింది. నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన దూదేకుల కాశీం, కమాల్ బి ల కుమార్తె అమీనా భి మొదటినుంచి సిరివెళ్లలోని కస్తూర్బా గాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివి ఇప్పుడు అదే కేజీబీవీ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదువుతూ మొదటి సంవత్సరం 430 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచి.. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలోనూ మంచి మార్కు లు సాధించింది. మొత్తం 950 మార్కులతో కళాశాల టాపర్ గా నిలచి తల్లిదండ్రులను, కళాశాల ఉపాధ్యాయులను, గ్రామస్తులను ఆనందంలో ముంచేసింది. కానాల గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తగా సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా పనిచేస్తున్న దూదేకుల కాశీం కుమార్తె అమీనాభి ఇంటర్ ఉన్నతమైన మార్కులు సాధించిన సంగతి తెలుసుకున్న నంద్యాల శాసనసభ్యులు రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆయన భార్య నాగిని రెడ్డి ఫోన్ చేసి అమీనాభికి అభినందనలు తెలిపారు. ఇంకా ఉన్నతమైన చదువులు చదవాలని, నీ చదువు కు ఏమైనా ఆర్థిక అవసరతలు ఏర్పడితే నేనున్నానని నాగిని రెడ్డి అమీనాభికి మాటిచ్చారని ఆమె తండ్రి కాశీం తెలిపారు.



గురుకుల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - పగిడ్యాల : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించారు. శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ 2023-24 ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యా ర్థినిలు ఇంటర్మీడియట్ ఫలితా లలో మంచి మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 35 మంది విద్యార్థినిలకు గాను 28 మంది విద్యార్థినీలు పాసయ్యారు. ఏడుగురు ఫెయిల్ అయినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. అత్యధికంగా లతా శ్రీ 923 మార్కులు సాధించి నట్లు ఆమె తెలిపారు. సువర్చల 912 మార్కులు సాధించిం దన్నారు. సీనియర్ బైపీసీలో 36 మంది విద్యార్థినిలకు 35 మంది పాసైనట్లు ఒక్క విద్యార్థిని మాత్రం ఫెయిల్ అయినట్లు ఆమె తెలిపారు. సీనియర్ బైపీసీలో మేఘన 971 అత్యధిక మార్కులు సాధించి నదన్నారు. సంధ్య 969 మార్కులు సాధించిం దన్నారు. జూనియర్ ఎంపీసీలో 32 మంది విద్యార్థులను గాను 30 మంది పాసైనట్లు ఆమె తెలిపారు. ఇద్దరు విద్యార్థినిలు ఫెయిల్ అయి నట్లు తెలిపారు. జూనియర్ ఎంపీసీలో కాశపో గు అనిత 445 మార్కులు సాధించిందన్నారు. కూన లక్ష్మీదేవి 438 మార్కులు సాధించిందన్నారు. జూనియర్ బైపీసీలో 38 మంది విద్యార్థులకు గాను 38 మంది విద్యార్థినీలు, జూనియర్ బైపీసీలో కోల ఆనంద జ్యోతి 431 మార్కులు సాధించిందని, పగడం నవ్య కళ 429 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. మంచి మార్కులు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.


సీనియర్ ఎంపీసీలో టాపర్ లతా శ్రీ

ఇంటర్ ఫలితాల్లో ఆదోని విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆదోని

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఆదోని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా, పట్టణ స్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారు. శుక్రవారం ఇంటర్ ఫలితాలు విడుదల చేయడంతో మధ్యాహ్నం తల్లి దండ్రులు, విద్యార్థులు నెట్ వద్ద బారులుదీరి ఫలితాలను చూసుకున్నారు. కళాశాల యాజమాన్యం కూడా నెట్‌లో విద్యార్థులు ఉత్తీర్ణత శాతం, గ్రేడ్స్‌ను తెలుసుకున్నారు.

టౌన్ టాపర్లుగా నేషనల్ విద్యార్థులు





ఇంటర్ ఫలితాల్లో ఆదోనిలోని నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు టౌన్ టాపర్లుగా నిలిచారని నేషనల్ విద్యాసంస్థల అధినేత జి.గోపాల్‌రెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో పి.దివ్య 458/470, లక్ష్మీ నారాయణ 450/470, పి.హసీనా 558/570, జి.శృతి 465/570, సీనియర్ ఇంటర్ ఎంపిసిలో జివిఎల్ఎన్.రెడ్డి 859/1000, సిఇసిలో 839/1000 సాధించారని చెప్పారు. విజయానికి కృషి చేసిన ప్రిన్సిపల్ ఫణి శేఖర్, అధ్యాపకులను అభినందించారు.

విశ్వనారాయణ విజయ దుందుభి

విశ్వనారాయణ కళా శాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. సీనియర్ ఇంటర్ హెచ్ఇసిలో జి.లీనా వసుంధర 948, ఎంపిసిలో 862, సిఇసిలో సి.మానస 837, జూనియర్ ఇంటర్ ఎంపిసిలో ఎస్.గౌస్ 453, ఎస్.మహిమ కుమారి 416, సిఇసిలో కె.మల్లీశ్వరి 420, బైపిసిలో ఎన్.నీహారిక 398 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ కె.మల్లికార్జున తెలిపారు. విజయానికి కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.



విశ్వనారాయణ విద్యార్థులు

నోబుల్ విద్యార్థుల ప్రతిభ

రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆదోని నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టి ద్వితీయ సంవత్సరం చదువుతున్న కెఎం.బిందు 965/1000 రాష్ట్ర ద్వితీయ ర్యాంకు సాధించిందని కళాశాల కరస్పాండెంట్ సంఘటి దేవదానం తెలిపారు. అలాగే జిల్లా ప్రథమ స్థానంలో అంజలి ప్రియ 917/1000, సెకండ్ ఇయర్ నర్సింగ్‌లో ఉప్పర సుజాత 917/1000 జిల్లా మొదటి స్థానంలోనూ, కె.సమీరాభాను 905/1000 జిల్లా రెండో స్థానంలోనూ విజయం సాధించారని చెప్పారు. ఫిజియోథెరపీలో బి.ధరణి 878/1000 మొదటి స్థానంలోనూ, పి.చందన 832/1000 జిల్లా రెండో స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరంలో బి.శమ భాను 480/500 జిల్లా ప్రథమ స్థానంలో, బి.ఆస్మా 467/500 జిల్లా రెండో స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ఎంఎల్‌టిలో ఈ.రవి 454/500 మొదటి స్థానం, కె.భువనేశ్వరి 451/500 రెండవ స్థానంలో నిలిచారు. ఫిజియోథెరపీలో ఎస్.ఉమ్మి ఐమాన్ 492/500 రాష్ట్ర సెకండ్ ర్యాంకులో, బి.కార్తీక్ 421/500 జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. ఇందుకు సహకరించిన అధ్యాపక బృందానికి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కళాశాల తరపున కరస్పాండెంట్ సంగటి దేవదానం శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ హెచ్‌పి.అబ్దుల్ బాషా, అధ్యాపకులు డాక్టర్ కాలిక్, రాజా రంగ, దినకర్, శివయ్య పాల్గొన్నారు.



కెఎం.బిందు

నారాయణ అఖండ విజయం

పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అఖండ విజయాన్ని సాధించి జిల్లా స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ వెంకటేష్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో కె.వీరాంజనేయులు 979, పి.లిఖిత 977, ఎంఇసిలో ఎన్.నందివర్ధన్ 929, సిఇసిలో ఎస్.నౌసీన్ అరా 899 మార్కులు సాధించారని చెప్పారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో బి.కైసర్ జహన్ 464, ఎంఇసిలో కె.జాస్మయిశ్రీ 485, బి.ఉమా దేవి 481, సిఇసిలో ఎం.ఉజ్మ తెహసీన్ 448 మార్కులు సాధించినట్లు తెలిపారు.



ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన నారాయణ కళాశాల విద్యార్థులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలే టాపర్లు

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలికలు అత్యధిక మార్కులు సాధించి మండలవ్యాప్తంగా టాపర్లుగా నిలిచారు. ఉత్తీర్ణత సాధించినప్పటికీ అత్యధిక మార్కులు సాధించడంలో బాలురు ప్రతేడాది బాలికల కంటే వెనుకబడిపోతున్నారు. ఎపి మోడల్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 113 మంది పరీక్షలు రాయగా 105 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ శుక్రవారం తెలిపారు. ఎంబి.శ్రావణి బైపిసిలో 908 మార్కులు సాధించినట్లు చెప్పారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 105 మంది పరీక్షలు రాయగా 95 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఎం.వైశాలి సిఇసిలో 462, ఎం.సంధ్య ఎంపిసిలో 455 మార్కులు సాధించారని చెప్పారు. కస్తూరిబా గాంధీ కళాశాలలో మొదటి సంవత్సరంలో 85 శాతం, ద్వితీయ సంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఒ విద్యావతి తెలిపారు. మొదటి సంవత్సరంలో శృతి 424 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో రాధిక 701 మార్కులు సాధించారని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 83 మందికి గాను 57 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. కె.అఖిల బైపిసిలో 942 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచినట్లు చెప్పారు. మొదటి సంవత్సరంలో 96 మందికి గాను 65 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎస్.సుధాకర్ ఎంపిసి గ్రూపులో 421 మార్కులు సాధించారని చెప్పారు.



ఇంటర్ ఫలితాల్లో 'వైష్ణవి' ప్రభంజనం

- పట్టణ టాపర్లుగా మొదటి బైపిసి, ఎంపిసి విద్యార్థులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో పట్టణానికి చెందిన వైష్ణవి అకాడమీ ప్రభంజనం సృష్టించింది. ఎంపిసికి చెందిన బి.జ్ఞాన ప్రసూన, జి.అజయ్ కుమార్ 470కి 462 మార్కులతో పట్టణ టాపర్లుగా నిలిచారు. అలాగే బి.గణేష్ నాయుడు 470/459 మార్కులు సాధించి కళాశాలలో రెండో స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం బైపిసిలో కె.సౌభాగ్యం 440కి 432 మార్కులతో పట్టణ టాపర్లుగా నిలిచారు. అలాగే వి.మానస 440కి 424 మార్కులతో కళాశాలలో ద్వితీయ స్థానం సాధించారు. మొదటి ఎంపిసిలో 26 మందికి గానూ 10 మంది 450పైగా మార్కులు సాధించారు. బైపిసిలో 12 మందిలో ఏడుగురు విద్యార్థులు 400కిపైగా మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపిసికి చెందిన కె.ఇందువాణి 1000 మార్కులకు గాను 940 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో వంద శాతం ఫలితాలు సాధించారు. ఒకేషనల్ కోర్సులో ద్వితీయ సంవత్సరంలో ఎంఎల్‌టి గ్రూపులో ఎం.ఈశ్వర్ 1000 మార్కులకు గాను 937 మార్కులతో రాష్ట్ర ర్యాంకును సాధించారు. కె.ఇస్మాయిల్ 904 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులో బి.సురేఖ 1000 మార్కులకు గాను 943 మార్కులకు రాష్ట్ర ర్యాంకును సాధించారు. మొదటి సంవత్సరం ఎంఎల్‌టిలో జంగం సాయి నితిన్ 500 మార్కులకు గాను 460 మార్కులు సాధించి పట్టణ టాపర్‌గా, మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యులో డి.వందన 500 మార్కులకు గాను 469 మార్కులు సాధించారు. మార్కులు సాధించడం పట్ల వైష్ణవి అకాడమీ ఛైర్మన్ జి.విష్ణు ప్రభు, వైష్ణవి గ్రూపు ఛైర్మన్ జిడి.లింగప్ప, వైష్ణవి గ్రూపు కరస్పాండెంట్ జి.సత్య సిరి, వైష్ణవి అకాడమీ కోఆర్డినేటర్ రవీంద్ర నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మునెప్ప, అధ్యాపకులు మోహన్ కుమార్, వెంకటరెడ్డి, గిరిబాబు విద్యార్థులతో కలిసి శుక్రవారం బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసుకుని, స్వీట్లు పంచుకున్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం పుష్పగుచ్ఛాలు అందజేశారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో యాజమాన్యం, సిబ్బంది



అజయ్ కుమార్ | జ్ఞాన ప్రసూన | సౌభాగ్యం | ఇందు వాణి | ఈశ్వర్



ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

కళాశాల టాపర్‌గా ధనలక్ష్మి

ప్రజాశక్తి - కౌతాళం

ఇంటర్ ఫలితాల్లో కౌతాళం ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్‌గా ఎం.ధనలక్ష్మి నిలిచిందని ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. కళాశాలలో మొదటి సంవత్సరం 89 విద్యార్థులు పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం 73 విద్యార్థులు పరీక్షలు రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఇందులో ద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థిని ఎం.ధనలక్ష్మి 810/1000 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారని తెలిపారు. ఎన్.వీరేష్ సిఇసిలో 733/1000 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు. బి.కృష్ణవేణి ఎంపిసిలో 713/1000 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో రహీమున్నీసా బైపిసిలో 374/440 మార్కులతో మొదటి స్థానంలో నిలిచినట్లు చెప్పారు. బి.మహేష్ సిఇసిలో 421/500 మార్కులతో ద్వితీయ స్థానం, ఈ.వసుంధర బైసిపిలో 288/470 మార్కులతో మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

మెరిసిన 'గురుకులం' విద్యార్థులు

ప్రజాశక్తి-ఆలూరు

అరికేర అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. సంపత్ 436/500 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, జ్ఞాన రాజు 425/500 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆనంద్ 865/1000 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, సహిత్ 838 /1000 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి శుక్రవారం తెలిపారు. ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 254 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాయగా 81 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 163 మంది పరీక్షలకు హాజరు కాగా 90 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఒకేషనల్‌లో షబ్బీర్ బాష 454/500 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థి బి.అంజలి 926/1000 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు.





మోడల్ స్కూల్‌లో : ఎపి మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 109 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 66 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో ఎల్లప్ప నాయుడు 429/500 మార్కులు, శ్వేత 417/500, మహ్మద్ రఫీ, వీరేష్ 414/500 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో యువరాజ్ 896/1000 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, బి.స్నేహలత బైపిసిలో 893/1000 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారు. ఉపేంద్ర ఎంపిసిలో 891/1000 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ రాఘవ రావు తెలిపారు.





మరోసారి వైసిపి జెండా ఎగరేస్తాం

- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి



ప్రచారంలో ప్రజలను ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలో మరోసారి వైసిపి జెండాను ఎగురవేస్తామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు హరిజనవాడ పివి నగర్‌లో వార్డు వైసిపి నాయకులు మాజీ కౌన్సిలర్లు మునయ్య, కన్నమ్మ, ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంఎల్సీ ఇషాక్ బాషా, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ ప్రభుత్వంలో హరిజనవాడ పివి నగర్‌కు రూ.3కోట్ల20 లక్షల వ్యయంతో పలు రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. శిల్పా సేవా సంస్థ ద్వారా పేద ప్రజల కోసం శిల్పాసహకార్ ఏర్పాటు చేసి 10శాతం డిస్కౌంట్ ఇస్తుంటే తెలుగు దేశం నాయకులు దాన్ని కూడా రాజకీయం చేస్తూ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి ఆపడం సరికాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, డాక్టర్స్ వింగ్ ఎస్ ఎం డి రఫీ,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చుమ్మ నాగన్న,జేసీఎస్ కన్వీనర్ ధాల్ మిల్ అమీర్, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, వార్డు వైసీపీ నాయకులు ఎర్రన్న,తిమ్మరాజు,బాబు, అర్జున్, బోడెన్న, జనార్దన్, నాగ స్వామి ,ఓబులేసు, శేఖర్, మధుబాబు,జయకుమార్, సతీష్ ,సూరి ,శివపార్వతి వైసీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వం ప్రతి ఇంటికి పథకాలు : ధార సుధీర్

పాములపాడు : వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్లీ జగనన్న దీవించాలని నందికొట్కూరు వైసిపి అభ్యర్థి డాక్టర్ ధారా సుధీర్ ప్రజలను కోరారు. శుక్రవారం మిట్ట కందల గ్రామంలో డాక్టర్ ధారా సుధీర్ ఇంటింటికి తిరిగి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేసి ఎంతో అభివృద్ధి చేశారని మళ్ళీ జగనన్న దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి, సర్పంచ్ చింతల నారాయణ, ఎంపీటీసీ మృత్యుజాబి, మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రావు, నాయకులు చౌడయ్య కోట్ల నాగేశ్వరరెడ్డి శీనా రెడ్డి, ప్రతాపరెడ్డి, బాలేశ్వర్ రెడ్డి,ఎంపీటీసీ సురేష్ సొసైటీ డైరెక్టర్ గోపాలు మహానంది ప్రభాకర్,రెడ్డి,బాలు నాయక్, హుస్సేన్ పాల్గొన్నారు. **డోన్ :** ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో డోన్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. డోన్ పట్టణంలోని 30,31 వార్డులలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించుకుంటూ మరలా గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్,డోన్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ టియి దినేష్ గౌడ్,పట్టణ యూత్ అధ్యక్షుడు రాజవర్ధన్ గౌడ్,కౌన్సిలర్లు ఆర్ట్ రమణ,పాలుట్ల మీనాక్షి నాగేంద్ర,సుంకన్న,వెంకట్రాముడు,పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, పార్టీ నాయకులు పాలుట్ల రఘురామయ్య మిట్టా రవి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.







ప్రజ్ఞా విద్యార్థుల విజయకేతనం



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రజ్ఞ హేమలత రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రజ్ఞ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని కళాశాల యాజమాన్యం ప్రజ్ఞ హేమలత రెడ్డి తెలిపారు. జూనియర్ ఎంపీసీలో మౌలిక (460/470) మార్కులు, భవిత 457 మార్కులు, మేఘన 455 మార్కులు, వైష్ణవి 452 మార్కులు, హారిక 450 మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ బైపిసి విభాగంలో సాదియా (427/440) మార్కులు, సమీరా 411 మార్కులు సాధించారు. జూనియర్ సిఇసి విభాగంలో మధుమణి (439/500) మార్కులు, రేవతి, మౌనిక, రేష్మాలు 413 మార్కులు సాధించారు.ఇంటర్ సెకండియర్ ఫలితాలలో సిఈసి విభాగంలో టి. ప్రవల్లిక 967 మార్కులు సాధించి నంద్యాల జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. సాయి కిషోర్ 950 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగములో సోనియా 978 మార్కులతో ఆళ్లగడ్డ తాలూకా స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచారు . పి భార్గవ్ రెడ్డి 977మార్కులు, సలీంపీరా 973 మార్కులు, విశ్వనాథ్ 972 మార్కులు, సజనా 970 మార్కులు, రేవంత్ రెడ్డి 970 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో నాగజ్యోతి 964 మార్కులు, వసంత్ 961 మార్కులు సాధించారు.ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.

రుద్రవరం 'ఆదర్శ' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరం ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బై పిసి నందు ఆర్.శశి కళ 917 మార్కులు సాధించి మండల, జిల్లాలో మంచి మార్కులు సాధించగా, సీ. ఎచ్ దివ్య 864 మార్కులు, ఎంపీసీలో బి.వంశి 816, సిఇసి నందు మహీధర్ యాదవ్ 828 మార్కులతో మంచి స్థాయి మార్కులు సాధించి ఉన్నతంగా నిలిచారన్నారు. జూనియర్ విభాగంలో సిఇసి నందు డి .సంధ్యారాణి 452/500 మార్కులు, ఎంపీసీలో మంజుల 395/470 మార్కులు, బైపిసి నందు శరణ్య 391/440 సాధించి జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. 66%పాస్ పర్సంటేజ్ సాధించగా.. మొదటి సంవత్సర విద్యార్థులు 56% పాస్ అయ్యారన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరినీ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో
జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -ప్యాపిలి

ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం నందు 67 మంది విద్యార్థులకు గాను 42 మంది ఉత్తీర్ణత సాధించి 62.6 శాతాన్ని సాధించారు. అలాగే మొదటి సంవత్సరం నందు89 మంది విద్యార్థులకు గాను 30 మంది పాస్ అయ్యి 33 శాతాన్ని నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నందు కె ప్రియాంక 955/1000, బి.రమ్య925/1000 ,బైపీసీ నందు ఆర్.సువర్ణ 943/1000, ఎం.సాయి చరణ్ ఎన్.అఖిల 834/1000 సీఇసీ గ్రూప్ నందు వైష్ణవి 926/1000, వి అరుణ 919/1000, హెచ్ఇసి నందు సనోవర్ భాను 933/1000మార్కులతో రాణించారు. అలాగే ప్రథమ సంవత్సరం నందు ఎంపీసీ నందు ఎస్ మస్తాన్ బి 425/470,సి.రవి కిరణ్ 406/470, బైపీసీ నందు వై సుస్మిత 381/440, కె పూజిత 327 సీఈసీ నందు యు.రాఖీ ప్రియ 387/500, మానస 379/500 ఎస్ అఫ్రిన్ 365/500, హెచ్ఇసి నందు బి మనీషా రాణి 376/500 మార్కులు సాధించారన్నారు. అతి సాధారణమైన విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించి నందుకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ చేశారు.

35 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 35 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరాయి. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోవెలకుంట్ల మండలం కంపమళ్ళ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సోమల లక్ష్మీనారాయణ రెడ్డి, పోతూరు రామకృష్ణయ్య, శ్రీరాములు ఓబులేషు, శ్రీరాములు నడిపెన్న, శ్రీ రాముల రవితేజ, గోపిరెడ్డి దేవదాసు, దండు దావీదు, శ్రీరాముల మోషన్న, గుడ్డి పుల్లయ్య తదితర 20 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరాయి. కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నారాయణస్వామి, వెంకటేశ్వర్లు, ఓ. రమణ, రమణ, హాజీ వలీ, వడ్డే శ్రీను, గురుచంద్ర, తదితర 15 కుటుంబాలు వైసీపీని వీడి బీసీ సమక్షంలో టిడిపిలో చేరాయి. వీరికి బీసీ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీసీ జనార్దన్ రెడ్డితోనే సాధ్యమని అందుకనే టీడీపీలో చేరామన్నారు. బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందాం అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.



టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

చంద్రబాబుతోనే బీసీలకు సముచిత స్థానం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటుచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబుతోనే బీసీలకు సముచిత స్థానం లభిస్తుందని కొలిమిగుండ్ల టిడిపి మండల అధ్యక్షుడు ఎం రామేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని గొరివిమాను పల్లెలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల టిడిపి మండల అధ్యక్షుడు ఎం రామేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం రామేశ్వర్ రెడ్డి మాట్లాడారు. టిడిపి నాయకులు రత్నమయ్య తోపాటు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



98 మంది వాలంటీర్లు రాజీనామా



ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలో 8 సచివాలయ పరిధిలోని 98 మంది వాలంటీర్లు శుక్రవారం నాడు రాజీనామాలు చేసి ఆ పత్రాలను స్థానిక ఎంపీడీవో వర్మకు అందించారు. మండలంలోని వడ్ల రామాపురం, కొట్టాల చెరువు, శ్రీపతిరావు పేట, కృష్ణాపురం, సిద్దాపురం, బాపునంతపురం, నల్ల కాలువ, ముష్టి పల్లె గ్రామాల పరిధిలోని సచివాలయాల వాలంటీర్లు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సైన్యంగా తమ రాబోయే ఎన్నికల్లో పని చేస్తామని అన్నారు. శిల్పా చక్రపాణి రెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపించేందుకు తమ కృషి చేస్తామని అన్నారు. తమపై లేనిపోని అభాండాలు ప్రతిపక్ష నాయకులు వేయడతో వాటిని జీర్ణించుకోలేక తమ రాజీనామా పత్రాలు సమర్పించామని అన్నారు.

18 మంది వాలంటీర్లు రాజీనామా : బండి ఆత్మకూర్ : మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన 18 మంది వాలంటీర్లు రాజీనామాలను ఎంపీడీవో విజయరావుకు సమర్పించారు. రాజీనామాలను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎంపీడీవో తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ నంది కాలేజీ విద్యార్థుల విజయ ప్రభంజనం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో శ్రీనంది జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ విభాగం నందు బై.పి.సి- (ఇ.ఎం)లో ఎ. దీక్షిత 435/440 టౌన్ టాపర్, ఎం.పి సి (ఇఎం) నందు ఎస్.వి. ఆఫ్రిన్ 462/470 టౌన్ టాపర్, సి.ఇ.సి (టి ఎం) నందు ఎస్ దివ్యలక్ష్మి 424/500 టౌన్ టాపర్లుగా నిలిచారని, అలాగే సీనియర్ విభాగం నందు బై.పి.సి (ఇఎం) నందు అంకిత కుమారి 986/1000 టౌన్ టాపర్, సి. శ్రీ విద్య 986/1000 టౌన్ టాపర్, ఎం.పి.సి (ఇఎం) నందు ఎస్ ఆల్పిషా మాహిన్ 980/1000 కాలేజ్ టాపర్, సి.ఇ.సి(టి ఎం) నందు బి. నందిని 930/1000 టౌన్ టాపర్‌లు గా నిలిచారని తెలిపారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ అద్భుత విజయాలను సాధించి నందికొట్కూరు పట్టణం పేరును రాష్ట్రస్థాయిలో నిలిపారని తెలిపారు. ఈ విజయాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థు లకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కరస్పాండెంట్ పుల్యాల రామచంద్రారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆ జపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీకాంత్

గుండెపోటుతో యువకుడు మృతి

- నివాళులు అర్పించిన బైరెడ్డి సిద్దార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ఎ.బి.యం పాలెం నందు కీర్తిశేషులు ప్రాతకోట నాగేశ్వరరావు కుమారుడు ప్రాతకోట ప్రవీణ్ (చిన్న) (27) శుక్రవారం ఉదయం గుండె పోటుతో మరణించాడు. ఈ విషయాన్ని స్థానిక వార్డు నాయకులు బొల్లెద్దుల రామకృష్ణ, కౌన్సిలర్ కాటెపోగు చిన్నరాజుల ద్వారా సమాచారం తెలుసుకున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ స్వగృహానికి వెళ్లి ప్రవీణ్ (చిన్న) పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, వైసిపి నాయకులు, ఎ బి యమ్ పాలెం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వైసిపి జెండా ఎగురవేద్దాం

- ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక


ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో మళ్లీ వైసిపి జెండాను ఎగురవేద్దామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. శుక్రవారం పట్టణంలోని మిలిటరీ కాలనీ దర్గా దగ్గర నుంచి బుట్టా రేణుక, వార్డు కౌన్సిలర్ రజిత ప్రతాపరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం మొదలుపెట్టారు. 29వ వార్డు మిలిటరీ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. వార్డులో వృద్ధులు, మహిళలు, వివిధ వృత్తుల వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. బుట్టా శివ నీలకంఠ, వార్డు నాయకులు నరసింహులు, శివారెడ్డి, తేజా రెడ్డి, గోకారమ్మ, నారాయణ, శివ, పాండు, నాగరాజు, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచాని వెంకటేష్, వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అబ్రార్, కౌన్సిలర్లు డిష్ కేశవరెడ్డి, ఇన్‌ఛార్జీలు వడ్డే వీరేష్, తారా రాజశేఖర్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, మంజునాథ్, వెంకటేశ్వర్ రెడ్డి, సలీం, యూసుఫ్, ప్రభాకర్, బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

పట్టణంలోని కలుగొట్ల రోడ్డులో నూతన పెట్రోల్ బంకును ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ ప్రారంభించారు. కామర్తి నాగేశప్ప, మాచాని వెంకటేష్, ఎంపిపి కేశన్న, నక్కలమిట్ట శ్రీనివాసులు, సాక్షి హేమంత్ కుమార్, కోటకొండ నరసింహులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తో సంక్షేమం : బుట్టా ప్రతుల్



ప్రజాశక్తి - నందవరం : ముఖ్యమంత్రి జగన్‌తో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దకొత్తిలి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామానికి వచ్చిన బుట్టా ప్రతుల్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని తెలిపారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో పింఛన్ మంజూరుకు, ఇళ్ల స్థలాలకు ఇంత అని నిర్ణేశించి పేదల నుంచి డబ్బులు దండుకున్నారని విమర్శించారు. వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, చాంద్ బాషా, బలరాం, సోమలగూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దకొత్తిలి సర్పంచి శివన్న, ఎంపిటిసి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచి విరుపాక్షి రెడ్డి, రామచంద్రప్ప, రాముడు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు కోసం

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- ఎమ్మెల్యే సతీమణి జయమ్మ

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కోసం వైఎస్.జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి సతీమణి జయమ్మ, సీతారామిరెడ్డి సతీమణి గిరిజమ్మ, బాలనాగిరెడ్డి కుమార్తె ప్రియాంక, వీణ, అనూష కోరారు. శుక్రవారం కౌతాళంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంత్రాలయం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాలుగు మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాంపురం రెడ్డి సోదరులకు ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి నాయకులు మాయమాటలు చెప్పి మోసం చేయడానికి ప్రజల వద్దకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోరాదని సూచించారు. అంతకుముందు శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, సర్పంచి పాల్ దినకరన్, అవతారం, సుబ్బరాజు, వడ్డే రామన్న, చౌదరి బసవరాజు, రాఘవేంద్ర రెడ్డి, రామన్న గౌడ్, గోపాల్ రెడ్డి, భీమేష్, శివ, చెన్నప్ప, బసవ ప్రభు, సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి, శివరాం, అనిల్, మర్రి గౌడ్ పాల్గొన్నారు.

చిప్పగిరిలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలోని బస్టాండ్ సర్కిల్‌లో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సురేంద్ర ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేంద్ర మాట్లాడారు. స్థానిక బస్టాండ్ దగ్గర ప్రయాణికులు, విద్యార్థుల దాహార్తిని దృష్టిలో పెట్టుకొని సర్కిల్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులందరూ మధ్యాహ్నం సమయంలో బస్టాండ్ దగ్గరకు వస్తుంటారని, వారు హోటళ్లకు వెళ్లి నీరు తాగి వస్తుంటారని తెలిపారు. కానీ బాలికలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వెంటనే స్థానిక పంచాయతీ ఆధ్వర్యంలో చల్లని తాగునీటి చలివేంద్రాన్ని ప్రారంభించామని చెప్పారు. చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలను చూసి మరో అవకాశమివ్వండి

- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మరోసారి వైసిపికి అవకాశం ఇవ్వాలని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని బసలదొడ్డి, పులికనుమ గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.బాలనాగిరెడ్డిని నాలుగో సారి గెలిపించాలని అభ్యర్థించారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, విజేంద్రరెడ్డి, బుడ్డా శివరాం, ఎంపిటిసి మహాదేవ, సర్పంచి చిన్న మహాదేవ, వీరేష్, లింగన్న గౌడ్, అయ్యప్ప పాల్గొన్నారు.



టిడిపితోనే బీసీలకు రాజ్యాధికారం

- టిడిపి ఎంపీ అభ్యర్థి నాగరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - విలేకరులు

నందవరం : బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఏకైక పార్టీ టిడిపి అని టిడిపి కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్, కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ముగతి గ్రామంలో 'జయహో బీసీ' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీలకు అత్యంత ఉన్నత పదవులను కట్టబెట్టి బీసీల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ టిడిపి అని తెలిపారు. అలాంటి పార్టీకి మరోసారి ఓటు వేసి గెలిపిస్తే బీసీలకే రాజ్యాధికారం దక్కుతుందన్నారు. బీసీల సంరక్షణ టిడిపితోనే సాధ్యమన్నారు. అలాగే ముగతి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న తాగునీటి సమస్యను, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక నిధులు కేటా యించి పరిష్కరిందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయ్, బండే గురుస్వామి, ఖాసీం వలీ, రైస్ మిల్ నారాయణ రెడ్డి, భార్గవ గోపాల్, గోపాల్ రెడ్డి, శంకరమ్మ, వీరారెడ్డి పాల్గొన్నారు.


నాయకులకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు


ప్రచారం నిర్వహిస్తున్న రాఘవేంద్ర రెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

కోసిగి : టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని జుమ్మాలదిన్నె, గౌడుగల్, నేలకోసిగి, వందగల్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం దుద్ది గ్రామంలో 'జయహో బీసీ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని తెలిపారు. కోసిగి నర్సిరెడ్డి మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజుకు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రాఘవేంద్ర రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ జ్ఞానేష్, సొట్టయ్య, మాలపల్లి లక్ష్మన్న, అరివిలి వీరేష్, చంద్ర, సాతనూరు కృష్ణయ్య, కోసిగయ్య, పోతుల వీరారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి

- టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడ్ కుమారుడు గిరి మల్లేష్ గౌడ్

హోళగుంద : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధి సాధ్యమని టిడిపి


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్ కుమారుడు గిరి మల్లేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం స్థానిక అయోధ్య నగర్‌లో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి మండలం నుంచి టిడిపికి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. తమ తండ్రి వీరభద్ర గౌడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని, ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి హయాంలో వేదవతి ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని తెలిపారు. రాష్ట్రంలో రోడ్ల అధ్వాన్నంగా ఉందని చెప్పారు. మండలంలో ఢణాపురం నుంచి హోళగుంద రోడ్డు అధ్వాన్నంగా ఉందని, టిడిపి అధికారంలోకి రాగానే రోడ్డు నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈడిగ గోవిందు గౌడ్, టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు పంపాపతి, టిడిపి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఆదాం, నాయకులు తోక వెంకటేష్, కాకి సీతయ్య, జై ఆంజనేయులు, మాజీ కన్వీనర్ వీరన్న గౌడ్, తుంబలం గాదిలింగ, రాజన్న, ఎల్‌వీసీ లక్ష్మన్న, బషీర్, జాకీర్, మోహీన్, హుస్సేన్ పీరా, జనసేన కన్వీనర్ అశోక్, బిజెపి కన్వీనర్ ప్రసాద్ పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

హాలహర్వి : హాలహర్వి గ్రామంలో టిడిపి అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్‌కు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఇంటింటికీ తిరుగుతూ టిడిపి చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. టిడిపికి ఓటు వేసి వీరభద్ర గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని, చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. టిడిపి మండల నాయకులు అసుండి శ్రీధర్, మారుతి, నాగరాజ్, మాజీ ఎంపిటిసి మల్లికార్జున పాల్గొన్నారు.

టిడిపి గెలుపునకు కలిసి కట్టుగా పనిచేద్దాం

- తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి

పెద్దకడబూరు : మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి గెలుపు కోసం కలిసి కట్టుగా పనిచేద్దామని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, మాధవరం రామకృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న కోరారు. మండలంలోని జాలవాడి గ్రామంలో'జయహో బీసీ' సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి నాయ కులు హను మంత రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమాకాంత రెడ్డి, ఎన్.హను మంతరెడ్డి, జగ్గాపురం ఈరన్న, బసలదొడ్డి ఈర న్న, ఏసేపు, రాఘవేంద్ర స్వామి, ప్రతాప్ రెడ్డి, మీసేవ ఆంజనేయ, ముక్కన్న, తలారి అంజి, నరసన్న, రంగన్న, భీమేష్, కంబగిరి, యంకప్ప, మహాదేవ, భీమ లింగ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమాకాంతరెడ్డి

మురుగునీటి శుద్ధి కేంద్రం ఎప్పటికి పూర్తవుతుంది?

కలుషితమైన గాలిని పీల్చి అనారోగ్యాల గురవుతున్న ప్రజలు

శిలాఫలకంతో సరిపెడుతున్న పాలకులు

కాలుష్యంపై స్పందించిన కార్పొరేషన్ పాలకమండలి

మురుగునీటి శుద్ధి కేంద్ర పనులను పరిశీలించిన పిపిఎస్ఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మురుగునీటి శుద్ధి కేంద్రం తయారైతే దుర్వాసన దోమల బెడద ఉండదని ఎదురుచూస్తున్న నగర ప్రజలకు పాలకుల మాటలు నీటి మూటల్లాగా తయారయ్యాయి. ఒక్కెర వాగు, హంద్రీ నదుల్లో చేరుతున్న మురుగునీటిని శుద్ధి చేసేందుకు నాలుగేళ్ల క్రితం అమృత్ పథకం కింద మంజూరైన రూ.48 కోట్లు ఏమయ్యాయని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, వార్డు అభివృద్ధి కమిటీ నాయకులు బి. మళ్లీ, ఖలీల్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం స్థానికులతో కలిసి శుక్రవారం జమ్మి చెట్టు సమీపంలో హంద్రీ నది ఒడ్డున నత్తన నడకన సాగుతున్న మురుగునీటి శుద్ధి కేంద్ర నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని మురుగు నీరంతా హంద్రీ నది, ఒక్కెర వాగు, కేసి కేనాలు, తుంగభద్ర నదుల్లో చేరడంవల్ల దుర్వాసనంతో కలుషితమైన గాలిని పీల్చి నగర ప్రజలు రకరకాల భయంకరమైన జబ్బులకు గురౌతూ ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఒత్తిడి వల్ల నిలిచిపోయిన శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారుగానీ...అప్పటినుంచి నత్తనడకన నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయన్నారు. 2020లో కేంద్ర,రాష్ట్ర మంత్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారన్నారు. నగరం చుట్టూ ఉన్న నదుల్లో మురికి నీరు చేరి దుర్వాసన, దోమల బెడదతో అనారోగ్యాల గురవుతున్న నగర ప్రజల గురించి స్థానిక వైసిపి, టిడిపి కార్పొరేటర్లు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించి వర్షకాలం ప్రారంభం కాకముందే మురుగునీటి కేంద్రం నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రతినిధి బృందంలో సివివర్మ, బిశశి కుమార్‌రెడ్డి, ఎస్.ఖాజా బాషా, అబ్దుల్ రహిమాన్, సి .రాముడు,టి. మధు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మురుగునీటి శుద్ధి కేంద్రం పనులను పరిశీలిస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు




మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన, హాజరైన ఇతర అధికారులు

ఇవిఎంల రాండమైజేషన్ పర్యవేక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సాధారణ ఎన్నికలు 2024 కార్యక్రమంలో భాగంగా ఇవిఎంల మొదటి రాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పర్యవేక్షించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఇవిఎం గోడౌన్స్‌లో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఇవిఎంల అలాట్మెంట్ ల కొరకు జరుగుతున్న ఇవిఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా మే 13న జిల్లాలో పోలింగ్ జరగనున్నందున, జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల నిర్వహణ కొరకు ఇవిఎంలను కేటాయించన ఇవిఎంల చెక్ అప్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గల కొరకు 3354 బ్యాలెట్ యూనిట్‌లు ,2740 కంట్రోల్ యూనిట్‌లు , 3300 వివి ప్యాట్ లను వినియోగించనున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కష్ణ కాంత్, 8 నియోజకవర్గాలకు సంబంధించిన ఆర్ఒలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు



బెలూన్‌ను ఎగుర వేస్తున్న కలెక్టర్ , జెసి ఎస్‌పి

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ సజన

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ప్రజాస్వామ్యంలో ఓటు పునాది అని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణంలో స్వీప్ కార్యకలాపాలలో భాగంగా 'నేను తప్పక ఓటు వేస్తాను'అనే స్లోగన్ తో పాటు 'మోడల్ ఇవిఎం ను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐ ఓట్ ఫర్ షూర్ అంటూ ఏర్పాటుచేసిన బెలూన్ జిల్లా కలెక్టర్ ఎస్‌పితో కలిసి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, పత్తికొండ ఆర్‌డిఓ రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఫోటో వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మీసాల రామస్వామి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ పరిపాలన అధికారికి అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అక్రిడేషన్ కార్డులతో పాటు రైల్వే పాసులు మంజూరు, ఉచిత విద్యా సౌకర్యం పెన్షన్ సౌకర్యం వంటి వాటిని జర్నలిస్టులకు అమలు చేయాలని

ఇంటర్‌లో శ్రీ చైతన్య కర్నూలు విజయభేరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్ ప్రథమ , ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని శ్రీచైతన్య కళాశాలల ఎజిఎం మురళీకష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ విభాగంలో ఎంపిసిలో తమ విద్యార్థి రుసుమ్ సుమన్ 1000 మార్కులకు , 990 మార్కులు, బైపిసిలో తమ విద్యార్థిని కె.సమ్రీన్ తబసుమ్ 1000 మార్కులకు గాను 988 మార్కులు , జూనియర్ విభాగంలో ఎంపిసిలో తమ విద్యార్థులు 470 మార్కులకు గాను టి.షణ్ముఖ హాసిని 465, కె. డి. దరహాస్ 465, జి.ప్రసాద్ 465 మార్కులు, జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను ఎం.ఇంతియాజ్ 434, జి.హిమవర్శిని 434 మార్కులతో కర్నూలు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించారని ఎజిఎం మురళీకష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ అభినందన సభలో కళాశాల డీన్స్ బాలాజీ , సరళ , ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.ఈ ఫలితాలు కేవలం కర్నూలు శ్రీ చైతన్య నుండి మాత్రమే సాధించారని అభినందన సభలో స్పష్టం చేశారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న డీన్స్

సీనియర్ ఎంపిసి విభాగంలో

990 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు–1, 989 ఆ పైన విద్యార్థులు–2, 985 ఆ పైన విద్యార్థులు–9, 980 ఆ పైన –27, 950 ఆ పైన –270, 900 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు –781

సీనియర్ బై.పి.సి. విభాగంలో

988 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు–1, 985 ఆ పైన –2, 980 ఆ పైన విద్యార్థులు–6, 950 ఆ పైన –91, 900 ఆ పైన మార్కులు 232 మంది సాధించారు.

జూనియర్ ఎం.పి.సి. విభాగంలో

465 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు–3, 464 ఆ పైన –11, 461 ఆ పైన –61, 450 ఆ పైన –215,
400 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు –1105

జూనియర్ బైపిసి విభాగంలో

434 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు–2 ,433 ఆ పైన–5, 430 ఆ పైన –20, 400 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు–184 ఉన్నారు.

ఇంటర్‌లో నారాయణ విద్యార్థుల హవా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు ఎంపిసి, బైపిసి మంచి ఫలితాలను కైవసం చేసుకున్నాయని కళాశాల డిజిఎం టి. గోవర్ధన్ రెడ్డి, డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నరసింహరావు కొనియాడారు. ఎప్పట్లాగానే తమ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ హవా చాటారని పేర్కొన్నారు . సీనియర్ ఎంపిసిలో చరిత 990 మార్కులు, జి. యశస్విని 989 మార్కులు, అఖున్.నైరా 989 మార్కులు, జి. సమీర 989 మార్కులు, ఎ. సాయి నేహా 988 మార్కులు మరి ఎన్నో 985 మార్కుల పైన 14 విద్యార్థులు, 980 మార్కుల పైన 43 మంది విద్యార్థులు, 950 మార్కుల పైన 363 మంది విద్యార్థులు, 900 మార్కుల పైన 978 మంది విద్యార్థులు, సాధించారన్నారు. అలాగే సీనియర్ బైపిసి లో జె. మదుల 985 మార్కులు, ఎ. కుంధన సాయి 985 మార్కులు, ఎం. అఫిఫా తాయాబా 983 మార్కులు, డి. లాశ్య నందిని 982 మార్కులు, షేక్. అసియా 982 మార్కులు, పి. శ్వేత రెడ్డి 982 మార్కులు సాధించారన్నారు. 985 మార్కుల పైన ఇద్దరు విద్యార్థులు, 980 మార్కుల పైన 8 మంది విద్యార్థులు, 950 మార్కుల పైన 99 మంది విద్యార్థులు, 900 మార్కుల పైన 262 మంది విద్యార్థులు, సాధించారన్నారు. జూనియర్ ఎంపిసిలో షేక్ జోహా,ఇ.ప్రహస 466 సాధించగా 466 పైన ఇద్దరు విద్యార్థులు, 465 మార్కుల పైన 16 మంది విద్యార్థులు, 463 మార్కుల పైన 57 మందివిద్యార్థులు, 460 మార్కుల పైన 146 మంది విద్యార్థులు, 450 మార్కుల పైన 431 మంది విద్యార్థులు, 400 మార్కుల పైన 1466 మంది విద్యార్థులు సాధించారన్నారు .జూనియర్ బైపిసిలో ఆర్. మహమ్మద్ సైఫ్ 435, పి.మహమ్మద్ నజీర్ 435, వి. దీపిక 435, సాధించగా 435 పైగా మరి ఎన్నో 435 మార్కుల పైన నలుగురు విద్యార్థులు, 430 మార్కుల పైన 40 మంది విద్యార్థులు, 420 మార్కుల పైన 125 మంది విద్యార్థులు, 400 మార్కుల పైన 239 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ ఘనపరిచినటువంటి విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సాల్ వేణు గోపాల్ రెడ్డి, జయరామి రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ మోహన్, పి.సుజాత, సాంబశివా రెడ్డి, సూర్యకుమారి, కైరునీసాబీ అధ్యాపకులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో నారాయణ కాలేజీ డిజిఎం, డీన్‌లు

గ్రామ వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-తుగ్గలి : మండలం పరిధిలోని శభాష్ పురం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఆరుగురు వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఒ విజయలక్ష్మికి అందజేశారు. వారు మాట్లాడుతూ వైఎస్.జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిగా చేస్తామన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సి.బెళగల్ మండలం,బురాన్ దొడ్డిలో మృతిచెందిన బేస్త మద్దిలేటి కుటుంబానికి కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శుక్రవారం ఉదయం విద్యుత్ ఘాతంతో మద్దిలేటి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి రూ. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబానికి విష్ణు వర్ధన్ రెడ్డి అండగా ఉంటరన్నారు.

